ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 15-9-2025 సంపుటి : 1 సంచిక :93 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## రెండు పడవ ప్రమాదాల్లో 193 మంది జలసమాధి!

వాయవ్య కాంగోలో రెండు వేర్వేరు పడవ ప్రమాదాలు

మొదటి ప్రమాదంలో నదిలో పడవకు నిప్పు, 107 మంది మృతి

రెండో ప్రమాదంలో 86 మంది విద్యార్థుల జలసమాధి

అధిక బరువు, రాత్రి ప్రయాణాలే కారణాలని ప్రాథమిక అంచనా మిగతా 2లో



## అది చిన్న విషయం కాదు.. ఆ నిర్ణయంతో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్నాయి

భారత్‌పై 50 శాతం సుంకం.. సంబంధాలు దెబ్బతిన్నాయన్న ట్రంప్

రష్యా నుంచి ఆయిల్ కొనడమే టారిఫ్‌లకు కారణమని వెల్లడి

ఇది అంత తేలికైన నిర్ణయం కాదని వ్యాఖ్య

రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తున్నందుకు తాము విధించిన 50 శాతం దిగుమతి సుంకం (టారిఫ్), ఇరు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసిందని మిగతా 2లో



## అమరావతిపై వైసీపీ కొత్త నాటకం



- జగన్ మూడు ముక్కలాటను ప్రజలు ఇప్పటికే తిరస్కరించారన్న అనగాని
- రాజధాని వద్దంటూనే కొత్త కబుర్లు చెబుతున్నారని విమర్శ
- అమరావతి రైతులపై పెట్టిన కేసులను ఎవరూ మర్చిపోలేదని వ్యాఖ్య

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో వైసీపీ నేతలు మరోసారి కొత్త నాటకాలకు తెరలేపు తున్నారని మిగతా 2లో

## పదేళ్లుగా చూస్తున్నాం... అలాంటి వారి ఉచ్చులో పడవద్దు

మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణకు జనసేనాని ఆదేశం

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు.

రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు

సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు.

ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు.

ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచించారు.

ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు.

- జనసైనికులు ఆవేశాలకు లోనై ఘర్షణకు తావీయవద్దు
- ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే కుట్రలకు పాల్పడుతున్నారు
- సోషల్ మీడియా, యూట్యూబ్ చానెళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- రెచ్చగొట్టే వారిపై చట్టపరంగానే చర్యలు తీసుకోవాలి

ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు.



రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు .సామాజిక మాధ్యమాలు, మిగతా 2లో

## కులాల మధ్య చిచ్చు పెడుతున్న కూటమి సర్కార్

కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతరాలను సృష్టించి లబ్ది పొందాలని కుటిల యత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల యత్నాన్ని ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతరాలను సృష్టించి లబ్ది పొందాలని కుటిల యత్నం చేస్తోందని వైఎస్సార్‌సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కుటిల యత్నాన్ని ప్రజలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కులధృవీకరణ పత్రాల జారీలో తూర్పుగోదావరి జిల్లాలో శెట్టిబలిజ సామాజిక వర్గం ఆందోళన చెందే విధంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు .శెట్టిబలిజ మిగతా 2లో

## సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీతో బీఆర్ఎస్ కాళ్ల బేరం



- కాళేశ్వరం విషయంలో సీబీఐ విచారణ తప్పించుకోవడానికే మోడీ కాళ్లకు మడుగులు ఒత్తుతూ బీఆర్ఎస్ ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.
- ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో కేటీఆర్ తన స్థాయి మరిచి రాహుల్ గాంధీపై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మిగతా 2లో


## వంగలపూడి అనిత యాంకరా..హోం మంత్రా?

ప్రజలు ఓట్లేసింది షూటింగ్స్ చేసుకోవడానికా..

వైసీపీ హయాంలో 7 మెడికల్ కాలేజీలు పూర్తి చేశామన్న రోజా

మెడికల్ కాలేజీలు చూపిస్తా.. వస్తావా? అంటూ అనితకు సవాల్

చంద్రబాబుపై కూడా ఘాటు వ్యాఖ్యలు



వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా మరోసారి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై ఫైర్ అయ్యారు. ఇవాళ నగరి లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## "మీరు చేయలేని పనుల గురించి కూడా గొప్పలు చెప్పుకోవడం దారుణం.

దుష్ప్రచారం ఆపండి

మెడికల్ కాలేజీల పీపీపీ విధానంపై దుష్ప్రచారం ఆపాలని డిమాండ్

17 కాలేజీల పేరుతో వైసీపీ ప్రభుత్వం అబద్ధాలు చెప్తోందని ఆరోపణ

రూ. 8,480 కోట్ల ప్రతిపాదనలకు, చెల్లించింది రూ. 1,451 కోట్లేనని వెల్లడి



రాష్ట్రంలో నిర్మాణమవుతోన్న మెడికల్ కాలేజీల పై దుష్ప్రచారం ఆపాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కి వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ సూచించారు.ఈ మేరకు లేఖ రాశారు. మిగతా 2లో

## 'మేం పార్టీ మారలేదని నోటీసుకు సమాధానం ఇవ్వడమేంటి?'



- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశానికి సంబంధించి స్పీకర్ సరైన నిర్ణయం తీసుకోకపోతే కోర్టుకు పోతామని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి హెచ్చరించారు.
- పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం అనేది ఎలా ఉంటుందో తమకు తెలుసన్నారు. మిగతా 2లో

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది.

తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ అంటుంటే, వారు తమ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ అంటోంది.

దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి స్పందించారు.

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల చోరీకి పాల్పడిందని కేటీఆర్ విమర్శించారు

పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాహుల్ ఫోటోలు దిగారని, ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఏంటని ప్రశ్నించారు.

ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారని నిలదీశారు కేటీఆర్.

ఇక తాము కాంగ్రెస్‌లో చేరలేదని ఎవరిపై అయితే ఆరోపణలు వచ్చాయో ఆ ఎమ్మెల్యేలు అంటున్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌ను కలిశామని అంటున్నారు. కాగా, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే.


బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.

## తెలంగాణ సెగను ఢిల్లీకి తాకేలా చేసిన మహోన్నత ఘట్టం సకల జనుల సమ్మె

- వీళ్లను గుర్తు పట్టగలరా..? ఇది ఎమ్మెల్యే చోరీ కాదా..?
- కక్ష రాజకీయాల్లో తెలంగాణ తీరు వేరు!
- ఓట్ల చోరీపై మాట్లాడే రాహుల్.. దీనికి ఏం సమాధానం చెప్తారు?: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారంపై మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. తమ పార్టీని వీడిన పలువురు కాంగ్రెస్‌లో చేరారని బీఆర్ఎస్ మిగతా 2లో

నిర్బంధాలను ఛేదించి, అంక్షలకు ఎదురొడ్డి, బెదిరింపులను లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ బిడ్డలు పోరాడారు. సకల జనుల సమ్మెకు నేటితో 14 ఏళ్ళు నిండిన సందర్భంగా.. సమ్మెలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.




## 'ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు'



- 'ఎద్దు ఏడ్చిన ఎవుసం.. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని', రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంత దూరమైనా వెళ్తానని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ అన్నారు.
- ఘట్కేసర్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి ఈటెల రాజేందర్ హాజరై మాట్లాడారు. మిగతా 2లో

వార్తలు
15-09-2025

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ హెచ్చరిక

**– వైయస్సార్ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష**

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్ : మద్దిమడుగు మునిరత్నం)



రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలు ప్రజలకు కనువిందు చేస్తున్నాయని వైసీపీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష తెలిపారు. వాటిలో ఇప్పటికే 5 కళాశాలలు ప్రారంభమై 750 మందికి పైగా విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాయని ఆయన గుర్తుచేశారు. అంతేకాక 2024 ఎన్నికల ముందు విజయనగరం, పులివెందుల మెడికల్ కళాశాలలు కూడా ప్రారంభమైనట్టు పేర్కొన్నారు. అయితే, అనంతరం ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ రెండు కళాశాలలకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన 50 సీట్లు చొప్పున రద్దు చేయమని లేఖ రాయడం దురదృష్టకరమని తీవ్రంగా విమర్శించారు. మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షపండులా మారుతోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతిని గ్రాఫిక్స్‌తో చూపించినట్లే, ఈ కాలేజీలను కూడా కట్టని భవనాలుగా చూపిస్తున్నారా? నిజానికి ఈ కాలేజీలు కట్టబడి పనిచేస్తున్నవే. ఒక్కసారి వెళ్లి చూసిన వారికే వాస్తవం తెలుస్తుంది అని సిరాజ్ భాష ప్రశ్నించారు. అలాగే మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు ఇప్పటికే స్పష్టం చేశారన్నారు.రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడానికి కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఉద్యమం చేస్తామని, మా నాయకుడికి అండగా మేమందరం నిలుస్తాం అని ఆయన హెచ్చరించారు.

# ఆటో డ్రైవర్లకు 25వేలు ఇవ్వాలని డిమాండ్ : సి.ఐ.టి.యు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
(రిపోర్టర్: మద్దిమడుగు మునిరత్నం)



స్త్రీ శక్తి పథకంతో ఆర్థికంగా నష్టపోతున్న ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం ఆటో కార్మికుల కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమ గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం కారణంగా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వాహన మిత్ర కింద రూ .25 వేలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. సొంత పెట్టుబడితో ఆటోలు నడుపుకుంటూ, అప్పులు కట్టుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న ఆటో కార్మికులపై ప్రభుత్వం జరిమానాల పేరిట వేధించడం తగదన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆటో రవాణా రంగ కార్మికులందరికీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు అమలకు నోచుకోలేదన్నారు. రవాణా రంగం నుంచి ప్రభుత్వం పన్నుల రూపంలో రూ. కోట్ల వసూలు చేస్తున్నప్పటికీ, రవాణా రంగ కార్మికులకు ఇంతవరకు సంక్షేమ చట్టాన్ని రూపొందించకపో వడమేమిటని ప్రశ్నించారు. వాహన మిత్ర కింద రూ.పదివేల నుంచి రూ.15 వేలకు పెంచి ఇస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంపై ఈ నెల 15వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టబోయే ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, ప్రాంతీయ అధ్యక్షులు గురునాథం, కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం జిల్లా కొత్త ఎస్పీగా వి . హర్షవర్ధన్ రాజు మరియు అతని నేపధ్యం



కావలి : గాయత్రి వార్తలు
కిషోర్ రిపోర్టర్ దాసరి

ప్రకాశం జిల్లా కొత్త ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నియమితులయ్యారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం పలు జిల్లాలకు ఎస్పీల బదిలీలపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజును ప్రకాశం జిల్లాకు నియమించగా, ఇప్పటి వరకు జిల్లా ఎస్పీగా పనిచేసిన ఏఆర్ దామోదరను విజయనగరం జిల్లాకు బదిలీ చేసింది.హర్షవర్ధన్ రాజు స్వగ్రామం కావలి. 2013 బ్యాచ్‌కు చెందిన ఆయన అనంతపురం పీటీసీలో తన సేవలు ప్రారంభించారు. తరువాత విజయవాడ డీసీపీ, అన్నమయ్య, కడప, తిరుపతి జిల్లాల ఎస్పీ, అలాగే సీఐడీలోనూ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. తిరుపతిలో ఏడాది కాలం పనిచేసిన ఆయన అక్రమ గంజాయి రవాణా, రేషన్ దందాపై కఠిన చర్యలు తీసుకుని, ట్రాఫిక్ నియంత్రణలో తనదైన ముద్ర వేశారు. సమర్థవంతమైన పోలీస్ అధికారి అనే గుర్తింపు తెచ్చుకున్నారు.ఇక ప్రకాశం జిల్లాలో గత 14 నెలలుగా ఎస్పీగా విధులు నిర్వర్తించిన ఏఆర్ దామోదర, ఎక్కడా విమర్శలకు తావు లేకుండా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన కూడా అక్రమ గంజాయి కేసులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, రాష్ట్రంలో సంచలనమైన పలు కేసుల్లో విచారణ అధికారిగా వ్యవహరించారు. విజయనగరం జిల్లాకు ఆయన బదిలీ అయ్యారు.ఇప్పటి నుండి ప్రకాశం జిల్లా కొత్త కలెక్టర్ మరియు ఎస్పీ ఇద్దరూ బాధ్యతలు స్వీకరించగా, జిల్లాలో పరిపాలన, న్యాయ పరిరక్షణలో కొత్త ఉత్సాహం తీసుకురావాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కమ్యూనిస్టు అమరుల త్యాగ ఫలితం నేటి తెలంగాణ

**– ఎర్రజెండా నిరంతరం ప్రజల పక్షమే..**
**– కూనంనేని సాంబశివరావు, సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే**




భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని,4500 మంది కమ్యూనిస్ట్ అమరుల రక్తతర్పణం తో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ కు విముక్తి కలిగిందని,సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం దౌలపూర్ గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,సీపీఐ నాయకులు,ఆ గ్రామ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కె.భీమన్న గారి స్థూప ఆవిష్కరణ లో భాగంగా దౌలపూర్ గ్రామంలో గాంధీ చౌరస్తా నుండి స్థూపం వరకు డప్పు చప్పుళ్లతో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం స్థూప ఆవిష్కరణ చేసి బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుండి భారతదేశానికి ఆగస్టు 15 1947 న స్వాతంత్ర్యం వచ్చిన తెలంగాణను నిజాం నవాబు తమ ఆధీనంలో పెట్టుకుని హైదరాబాద్ ప్రత్యేక దేశంగా పాలన సాగిస్తూ దొరలు, దేశముఖ్ లు,జమిందార్ లు, జాగిర్దార్ లను,రజాకార్ల తో తెలంగాణ ప్రజలను పన్నుల రూపాల్లో, చిత్రహింసలకు గురి చేస్తున్న రోజుల్లో బద్దం ఎల్లారెడ్డి,రావి నారాయణ రెడ్డి, మక్దూమ్ మోహినోద్ధి ను, అనభేరి ప్రభాకర్ రావు తదితర కమ్యూనిస్ట్ నాయకులు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కు పిలుపు నిచ్చి ప్రజల చేత బందుకులు పట్టించి నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం బీకర పోరాటం నిర్వహించారన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం లో 4500 మంది అమరుల ప్రాణత్యాగం తో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. కొన్ని పార్టీలు ఈ చరిత్ర ను వక్రీకరిస్తున్నాయని,హిందూ ముస్లిం ల గొడవ గా, వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తో భారత దేశంలో హైదరాబాద్ ను విలీనం చేసారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పక్షాన నిరంతరం పోరాడుతామని పేదవాడికి అండగా ఎర్రజెండా ఉంటుందని ఆయన అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరుల ను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాల పైన పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్,రిటైర్డ్ జడ్జ్ జయసూర్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బట్టు దయానంద రెడ్డి,యెడల వనేశ్, కొమ్ముల భాస్కర్,కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్దన్,జిల్లా కౌన్సిల్ సభ్యులు శివలింగ కృష్ణ,స్వర్గం రాజేశం,నర్సింహారెడ్డి,ప్రజాసంఘాల నాయకులు సంగెం మధు,రామగళ్ల నరేష్,మిట్టపల్లి సుధాకర్,వేల్పుల ప్రసన్న కుమార్,కానుగుల రామనకర్,భీమన్న కుటుంబ సభ్యులు, పార్టీ సానుభూతి పరులు,దౌలపూర్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డైలీ వేజ్ వర్కర్స్ సమ్మెకు మద్దతుగా జనసేన పార్టీ

**– జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్**

మండల పరిధిలోని కమలాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జనసేన పార్టీ మండల మండల అధ్యక్షులు తాటికొండ ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో జరుగు నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్,పార్ట్ టైం వర్కర్లకు గత 30 సంవత్సరాల పైగా జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లిస్తున్నారని కానీ ఇప్పుడు 2021 జూన్ 15వ తేదీన బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ఆర్థిక శాఖ విడుదల చేసిన జీవో 64 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆదేశాలు ఇచ్చారని దీని ఫలితంగా వారియొక్క శ్రమ దోపిడి జరుగుతుంది. డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతు అన్యాయం జరుగుతున్నదని, గత సమ్మె కాలపు వేతనాలు డైలీ వేజ్ వర్కర్లకు వెంటనే చెల్లించాలని,పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు చెల్లించాలని, విద్యార్థులతో పాటుగా కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం,ఐడి కార్డులు ప్రభుత్వం ఇవ్వాలని, 10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొల్ల వీరభద్రం, మండల నాయకులు అరవింద్,డైలీ వేజ్ వర్కర్ల సిబ్బంది పాల్గొన్నారు.




# గజ్వేల్ ప్రెస్ క్లబ్ పై ఎస్సీ ఎస్టీ చైర్మన్ కు మాదిగ జర్నలిస్టుల ఫిర్యాదు

**– మాదిగ జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వాలి**
**– మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠి కృష్ణమూర్తి**





గజ్వేల్ ప్రెస్ క్లబ్లో మాదిగ జర్నలిస్టులకు సభ్యత కల్పించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు గజ్వేల్ ప్రెస్ క్లబ్ పై మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మరాఠీ కృష్ణమూర్తి మాదిగ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన గజ్వేల్ ప్రెస్ క్లబ్ భవనాన్ని "గత 25 సంవత్సరాలుగా కొందరు వ్యక్తులే ప్రెస్ క్లబ్ లో పెత్తనం చెలాయిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా గజ్వేల్ జర్నలిస్టులు గా పనిచేస్తున్న వారు ఎవరికి ప్రెస్ క్లబ్లో సభ్యత్వం ఇవ్వకుండా ప్రెస్ క్లబ్ భవనాన్ని వ్యాపార సముదాయంగా మార్చి కిరాయిలు తీసుకుంటున్నారు అని అన్నారు. ముఖ్యంగా మాదిగ జర్నలిస్టులకు సభ్యత్వం ఇవ్వడం లేదు. ఇది స్పష్టమైన వివక్ష" అని ఆరోపించారు.అలాగే, దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని, అన్ని మాదిగ జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన హెచ్చరించారు. గజ్వేల్ లో ఎన్నో ఎందుకు చేస్తున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ సభ్యులతో పాటు ఇంటి స్థలాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. న్యాయం జరిగే వరకూ అవసరమైతే దీక్షలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# అంబులెన్స్ సేవలు అమోఘం

**– మార్గ మధ్యలోనే డెలివరీ చేసిన అంబులెన్స్ సిబ్బంది**
**– కృతజ్ఞతలు తెలిపిన పాత గుండాలపాడు ప్రజలు**


మండల పరిధిలోని పాత గుండాలపాడు గ్రామంలో పార్సిక లక్ష్మి వయస్సు 23. అనే మహిళ నిండు గర్భిణీ కాగా ఆదివారం రోజు ఉదయం పురిటి నొప్పులు వచ్చి 108 అంబులెన్స్ కి ఫోన్ చేయగా 108 సిబ్బంది స్పందించి వివరాలు తెలుసుకుని వెంటనే పాత గుండాలపాడు గ్రామం వెళ్లడం జరిగింది. పాత గుండాలపాడు రోడ్డు అద్వానంగా ఉన్నది. ఎన్ని ప్రభుత్వాలు మారినా మా బ్రతుకులు ఇంతేనా అని ఆదివాసులు వాపోయారు. అటువంటి గోతుల రోడ్డులో కూడా అంబులెన్స్ డ్రైవర్ సాయి కుమార్ ఎంతో చాకచక్యంగా వెళ్లి గర్భిణీ స్త్రీ అయిన పార్సిక లక్ష్మి ని అంబులెన్స్ లో ఎక్కించి హాస్పటల్ కి తీసుకువచ్చే తరుణంలో మార్గమధ్యలోనే డెలివరీ చేయడం జరిగింది తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారు అని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ మంగ తెలిపారు.డెలివరీ అయిన మహిళను వారితోపాటు కుటుంబ సభ్యులను మండల కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకొని వచ్చి జాయిన్ చేయడం జరిగింది అన్నారు. ఈ ఆపరేషన్ లో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్,అంబులెన్స్ డ్రైవర్ పాల్గొన్నారు.



# జామియా మసీద్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న : మాజీ ఎమ్మెల్యే మెచ్చా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో జామియా మసీద్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించారు. మసీద్ పునర్నిర్మాణం చేసుకొని ప్రారంభించుకోవడం సంతోషకరమని అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాశరావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి, నజీర్, ఉస్మాన్, ఆసిఫ్, రెహమాన్, అమీర్, ముస్లిమ్ కమిటీ సభ్యులు, ముస్లిమ్ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



# నితిన్.. కొత్త ప్రణాళిక

కథానాయకుడు నితిన్ సినీ ప్రణాళికలు మారుతున్నాయి. ఆయన ఇప్పటికే దర్శకులు విక్రమ్ కె.కుమార్, వేణు యెల్దండి చెప్పిన కథలకు పచ్చజెండా ఊపిన సంగతి తెలిసిందే. కానీ, ఇప్పుడీ సినిమాల కన్నా ముందు మరో కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కనుంది. ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దీన్ని తెరకెక్కించనున్నారని సమాచారం. ఈ చిత్రానికి 'సామజవరగమన' చిత్ర రచయితల్లో ఒకరైన నందు సవిరిగాన కథ అందిస్తున్నట్లు తెలిసింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే సినిమాగా ఉండనుందని.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీన్ని నిర్మించనుందని తెలుస్తోంది. వచ్చే నెలలో ఇది లాంఛనంగా మొదలయ్యే అవకాశాలున్నాయి.

# రామోజీ ఫిల్మ్ సిటీలో 'ఎస్ఎస్ఎంబీ29'



కథానాయకుడు మహేశ్‌బాబు.. దర్శకుడు రాజమౌళి కలయికలో రూపొందుతున్న 'ఎస్ఎస్ఎంబీ 29' (వర్కింగ్ టైటిల్) సినిమా శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. ఇటీవలే కెన్యాలో ఓ కీలక షెడ్యూల్‌ను ముగించుకుని హైదరాబాద్‌కు తిరిగొచ్చిన ఈ బృందం.. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో కొత్త షెడ్యూల్‌ను మొదలు పెట్టింది. అక్టోబరు 10వరకు కొనసాగనున్న ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కించనున్నారు. గ్లోబ్ ట్రాటర్.. అనే ఉపశీర్షికతో ముస్తాబవుతున్న ఈ చిత్రంలో మహేశ్ ప్రపంచాన్ని చుట్టేసే సాహసికుడిగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా తొలి లుక్ నవంబరులో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఎం.ఎం.కీరవాణి సంగీతమందిస్తున్నారు. విజయేంద్ర ప్రసాద్ కథ అందివ్వగా దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ నిర్మిస్తున్నారు.

# 'ఓజీ'లో సర్‌ప్రైజ్‌లా..



'డీజే టిల్లు' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన నటి నేహా శెట్టి. ఇప్పుడామె పవన్ కల్యాణ్ 'ఓజీ' సినిమాలో ఓ సర్‌ప్రైజ్‌లా కనువిందు చేయనున్నట్లు స్పష్టత ఇచ్చింది. సుజీత్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. ప్రియాంక మోహన్ కథానాయిక. ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా నటించారు. నేహా ఇందులో పవన్‌తో ప్రత్యేక గీతంలో ఆడిపాడటమే కాక ఆయనతో కొన్ని కీలక సన్నివేశాల్లో పాలు పంచుకున్నట్లు తెలిసింది. ఆమె చేసిన ఆ పాటతో పాటు ఈ చిత్ర ట్రైలర్ ఈ వారంలోనే విడుదల కానున్నాయి. ఇక ఈ చిత్రం కోసం పవన్ తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించినట్లు చిత్ర వర్గాలు సామాజిక మాధ్యమాల వేదికగా వెల్లడించాయి. ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈ నెల 25న థియేటర్లలోకి రానుంది. నేహా ప్రస్తుతం తెలుగులో ఓ కొత్త చిత్రానికి సంతకం చేసింది. దాన్ని నవంబరులో ప్రకటించనున్నట్లు ఆమె తెలిపింది.

# బాక్సాఫీస్ ను షేక్ చేస్తున్న 'మిరాయ్'.. రెండు రోజుల్లో ఎన్ని కోట్లంటే??




యంగ్ హీరో తేజ సజ్జా మిరాయ్?తో బాక్సాఫీస్?ను షేక్ చేస్తున్నాడు. తెలుగు యాక్షన్ ఫాంటసీ మిరాయ్ పాజిటివ్ టాక్?తో దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ.27 కోట్ల గ్రాస్ వసూళ్లు చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. రెండో రోజు సైతం (సెప్టెంబర్ 13న) అదిరిపోయే వసూళు రాబట్టినట్లు మేకర్స్ తెలిపారు.ఈ సందర్భంగా లేటెస్ట్ గా మిరాయ్ సెకండ్ డే కలెక్షన్స్ ప్రకటించారు మేకర్స్. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేసి వసూళ్ల వివరాలు వెల్లడించారు. "సూపర్ యోధ సరిహద్దులను బద్దలు కొడుతూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. మిరాయ్ రెండో రోజుల్లో రూ.55.6 కోట్ల సాధించి జైత్రయాత్ర కొనసాగిస్తోంది" అని ఇంట్రెస్టింగ్ క్యాప్షన్ తో వసూళ్ల వివరాలు తెలిపారు.సక్నిల్క్ ట్రేడ్ వెబ్ సైట్ ప్రకారం: మిరాయ్ ఇండియాలో తొలిరోజు రూ.13 కోట్ల నెట్ కలెక్షన్లు రాబట్టింది. రెండో రోజు అంతకు మించిన వసూళ్లతో దూసుకెళ్లింది. శనివారం (సెప్టెంబర్ 13న) ఇండియాలో రూ.14.5 కోట్లు నెట్ సాధించి శభాష్ అనిపించుకుంది. రెండో రోజు కూడా తెలుగులోనే అత్యధిక వసూళ్లు చేసింది. దాదాపు రూ.11.5 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించింది.హిందీలో రూ.2.8 కోట్లు, తమిళంలో రూ.1 లక్ష, మలయాళంలో రూ.5 లక్షలు, కన్నడలో రూ.5 లక్షలు వచ్చాయి. ఇలా రెండ్రోజుల నెట్ వసూళ్లు చూస్తే.. ఇండియాలో రూ.27.5 కోట్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాల లెక్కలు చెబుతున్నాయి. అలాగే, ఓవర్సీస్ మార్కెట్లో సైతం మిరాయ్ రికార్డ్ వసూళ్లు రాబడుతోంది.

# ప్రేమ ఒక్కటే సరిపోదు!



అంకిత్ కొయ్య, నీలఖి పాత్ర జంటగా జె.ఎస్.ఎస్.వర్ధన్ తెరకెక్కించిన చిత్రం 'బ్యూటీ'. వానర సెల్యులాయిడ్, జీ స్టూడియోస్, మారుతీ టీమ్ ప్రొడక్ట్స్ సంస్థలు నిర్మించాయి. నరేశ్, వాసుకి, మురళీ గౌడ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 19న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే హీరో నాగచైతన్య శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. "కూతురు అడిగిందల్లా ఇవ్వాలంటే ప్రేమ ఒక్కటే సరిపోదండి.. జేబులో కొంచెం డబ్బులు కూడా ఉండాలి" అంటూ ట్రైలర్‌లో వినిపించిన ఓ డైలాగ్ ఆకర్షణగా నిలిచింది.



# క్లాసికల్ డ్యాన్సర్‌గా శ్రద్ధ?

జానపద ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మహారాష్ట్ర నృత్యకారిణి, గాయని వితాబాయి భావు మంగ్ నారాయణ్ జీవితం తెరపైకి రాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టులో బాలీవుడ్ కథానాయిక శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కిస్తున్నారు. ఇంకా అధికారికంగా ప్రకటించని ఈ చిత్రంలోని తన పాత్ర కోసం శ్రద్ధ క్లాసికల్ డ్యాన్సర్‌గా శిక్షణ తీసుకుంటున్నట్లు సమాచారం. "ఈ చిత్రంతో మహారాష్ట్ర సంస్కృతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి ప్రయత్నాలు చేస్తుంది చిత్రబృందం. ఇందులో క్లాసికల్ డ్యాన్సర్‌గా కనిపించనుంది శ్రద్ధ. ప్రస్తుతం దీని కోసం వర్క్‌షాప్‌లకు హాజరవుతుందామె. నవంబరులో ఈ సినిమాను పట్టాలెక్కించనున్నార"ని శ్రద్ధ సన్నిహిత వర్గాలు తెలిపాయి. మరి 'స్త్రీ 2'తో దెయ్యంగా ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించిన ఆమె.. క్లాసికల్ డ్యాన్సర్‌గా ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో చూడాలి.

# మీరెప్పుడూ చూడని సినిమా



యాక్షన్... కట్ అనే మాటలు సినిమా సెట్‌లో రోజుకి వందల సార్లు వినిపిస్తుంటాయి. అలాంటిది ఒక్కసారి యాక్షన్ చెప్పి... ఆ తర్వాత కట్ అనడంతోనే సినిమా అంతా పూర్తయిపోతే? వినడానికే ఆశ్చర్యంగా ఉంది కదూ! ఇలాంటి ఓ అరుదైన ప్రయత్నంతో సినిమాని పూర్తి చేశారు సూపర్ రాజా. ఆయన నటిస్తూ స్వీయ దర్శకనిర్మాణంలో రూపొందించిన చిత్రం 'ఇలాంటి సినిమా మీరెప్పుడూ చూసుండరు'. చందన పాలంకి కథానాయిక. ఈ చిత్రం ఈ నెల 19న మైత్రీ సంస్థ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విడుదలకి ముందస్తు వేడుకని నిర్వహించారు.



# హోమ్‌బౌండ్ విడుదల

బాలీవుడ్ నటుడు ఇషాన్ ఖట్టర్, జాన్వీ కపూర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్'. ప్రపంచవ్యాప్తంగా మనల్ని గర్వపడేలా చేసిన ఈ చిత్రానికి విడుదల తేదీ ఖరారైంది. తాజాగా ఈ విషయాన్ని నిర్మాత కరణ్ జోహార్ శనివారం ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. అందులో సినిమా పోస్టర్‌తో పాటు విడుదల తేదీని ప్రకటించారు. "ఏ ఫీలింగ్ కూడా ఫైనల్ కాదు. ఈ చిత్రం ఈ నెల 26న థియేటర్లలోకి రాబోతుంద"ని పంచుకున్నారు. 'హోమ్‌బౌండ్' చిత్రం ఈ ఏడాది మేలో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మకమైన అన్ సెర్టెన్ రిగార్డ్ విభాగంలో ప్రదర్శితమైంది. ఆ తర్వాత ఈ సినిమా టొరంటో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ నెల ప్రారంభంలో జరిగిన ఉత్తర అమెరికా ప్రీమియర్‌లో 9 నిమిషాల స్టాండింగ్ ఒవేషన్‌ను పొందింది. నీరజ్ ఘైవాన్ దర్శకుడు.